ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 09.11.2025 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలకు సమానంగా న్యాయవ్యవస్థ స్వతంత్రంగా పని చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. రాష్ట్రంలో ఐటీ, ఫార్మా రంగాలను మరింత అభివృద్ధి చేయడానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

3. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నిక ప్రచారం ఈ సాయంత్రం 6 గంటలకు ముగిసింది.

4. ఆన్ లైన్, యాప్ లలో ఆర్థిక పెట్టుబడుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ సూచించారు.

మోదీ

దేశంలో శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలకు సమానంగా న్యాయవ్యవస్థ స్వతంత్రంగా పని చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు జాతీయ న్యాయసేవల దినోత్సవం సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. లోక్ అధాలత్ ల ద్వారా మధ్యవర్తిత్వ పద్ధతిలో లక్షలాది మంది ప్రయోజనాలు పొందారని ఆయన  పేర్కొన్నారు. త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కారం పొందడం జరుగుతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధానం ద్వారా గత మూడేళ్లలో 8 లక్షల క్రిమినల్ కేసులకు పరిష్కారం లభించిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

bite

nsd

రేవంత్ రెడ్డి

రాష్ట్రంలో ఐటీ, ఫార్మా రంగాలను మరింత అభివృద్ధి చేయడానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ విషయంలో చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి విధానాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 2034 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో పలు విషయాలను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాల వల్లే

హైదరాబాద్ అభివృద్ధికి బాటలు పడ్డాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ పేరుతో రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి తాము కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

BITE

DESK

ఉపఎన్నిక ప్రచారం

హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నిక ప్రచారం ఈ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. కాగా, ఈ నెల 11న పోలింగ్ జరగనుండగా.. 14న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో 58 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఈ ఉపఎన్నికకు సంబంధించి 407 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 139 ప్రాంతాల్లో డ్రోన్లతో పటిష్టమైన నిఘా పెట్టినట్లు పోలీస్ అధికారులు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద రెండంచెల భద్రతను ఉంచనున్నారు. అలాగే జీహెచ్ఎంసీ కేంద్ర కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు.

DESK

ఉపఎన్నిక ఏర్పాట్లు

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. మొత్తం 58 అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని.. 4 బ్యాలెట్ యూనిట్లు ఉంటాయని ఆయన అన్నారు. పోలింగ్ సిబ్బందికి కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి స్టేడియంలో సోమవారం ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేస్తామన్నారు. అలాగే అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

DESK

కిషన్ రెడ్డి

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణలో నిర్వహిస్తోన్న పలు అభివృద్ధి కార్యక్రమాలు , కేటాయించిన నిధులపై తాము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ , బిఆర్ఎస్ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేయడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. కాగా, ఎన్నికల హామీలను అమలు చేయని, విద్యార్థులకు ఫీజు రియింబర్స్ మెంట్ ఇవ్వని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల విశ్వాసం కోల్పోయారని బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు కే తారకరామారావు అన్నారు.

DESK

సీపీ సజ్జనార్

ఆన్ లైన్ లో, యాప్ లలో పెట్టుబడులు పెట్టేముందు తగు జాగ్రత్తలు పాటించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. సైబర్ క్రైం నియంత్రణపై సిటీ పోలీస్ విభాగం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతినిత్యం సైబర్ నేరస్తుల వలలో చిక్కుకుని ఎంతోమంది కోట్లాది రూపాయలు నష్టపోతున్నారని అన్నారు. ఏపీకే ఫైల్స్ వల్ల అనేక మోసాలు జరుగుతున్నాయని, సైబర్ నేరాలలో డబ్బు నష్టపోయిన వెంటనే బాధితులు 1930 నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

DESK

సౌండ్ బైట్

ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా వలసదారులకు, పేదలకు ఆహార ధాన్యాలను ఉచితంగా సరఫరా చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకాన్ని 2020 మార్చి 26న ప్రవేశ పెట్టింది. దీని ద్వారా దేశవ్యాప్తంగా నిరుపేదలకు ఆహార భద్రత చేకూరుతోంది. ఈ పథకం వల్ల తమకు ప్రతి నెలా ఉచిత రేషన్ బియ్యం అందుతోందని.. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన లబ్ధిదారు ముత్యాల శేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ....

సౌండ్ బైట్

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

బండి సంజయ్ - HCA

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో జరుగుతున్న జూనియర్ , సీనియర్ క్రీడాకారుల ఎంపిక విషయంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయి క్రికెటర్లకు అవకాశం కల్పించాలని , క్రీడాకారుల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన HCA కు సూచించారు.

DESK

హైదరాబాద్ ఉగ్రవాది

దేశంలో పలు ప్రాంతాల్లో ఉగ్రదాడులకు కుట్ర చేస్తోన్న ముగ్గురుని గుజరాత్ యాంటి టెర్రరిస్ట్ స్క్వాడ్ అరెస్టు చేసింది. ఉగ్ర దాడులు చేసేందుకు ఆయుధాలు సరఫరా

చేస్తున్నారని ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు ఏటీఎస్ అధికారులు వెల్లడించారు. పట్టుబడిన వారిలో హైదరాబాద్ కు చెందిన సయ్యద్ అహ్మద్ మొయిద్దీన్ ఉన్నట్లు పేర్కొన్నారు.

DESK

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:

సమాజంలోని బలహీన వర్గాలు , దివ్యాంగులకు న్యాయ సహాయం పొందడంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అన్నారు. జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లోని వికలాంగుల కాలనీలో నిర్వహించిన న్యాయ అవగాహనా కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ... ఆర్థిక, సామాజిక లేదా ఇతర కారణాల వల్ల న్యాయ సహాయం పొందలేని వారికి ఉచితంగా , సమర్థవంతంగా న్యాయ సేవల పట్ల అవగాహన పెంపొందించడమే న్యాయ సేవల దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.

PTC- B.KGM

సైబర్ క్రైం - అరెస్ట్

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో ప్రత్యేక సెర్చ్ ఆపరేషన్ ను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో నిర్వహించింది. ఈ ఆపరేషన్ లో మొత్తం 81 మంది సైబర్ మోసాలకు పాల్పడిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నిందితుల్లో 17 మంది ఏజెంట్లు, ఏడుగురు మహిళలు ఉన్నారు. వీరిపై 754 కేసులు ఉన్నాయని, 95 కోట్ల

రూపాయల విలువైన మోసాలకు పాల్పడ్డారని పోలీసులు వెల్లడించారు.   వారి నుంచి 84 సెల్ ఫోన్లు, 101 సిమ్ కార్డులు, 89 బ్యాంక్ చెక్ బుక్ లు స్వాధీనం చేసుకున్నారు.

DESK